సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper





సంకలనం : తెలుగుదేశం పార్టీ | 17 సెప్టెంబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 216



## బిసిల అండతోనే అధికార పగ్గాలు చేపడతాం!

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబునాయుడు
- కేంద్ర కార్యాలయంలో బిసి సెల్ కన్వీనర్ల సదస్సు



5

## రెండోరోజు స్తంభించిన ఉభయసభలు

- అసెంబ్లీలో టిడిపి సభ్యుల సస్పెన్షన్
- బాదుడే బాదుడుపై వినూత్న నిరసన
- ధరలు దిగిరావాలంటే జగన్ పోవాల్సిందే
- ప్లకార్డులతో హోరెత్తించిన టిడిపి సభ్యులు



5



## వాహ్ సిఎం... క్యా బాత్ హై!

**పాలనా వికేంద్రీకరణ అంటే దుంపలు, ఉల్లిపాయలు పంచడమా?**

**జగన్ రెడ్డి వ్యాఖ్యలపై లోకేష్ ఎద్దేవా**

అమరావతి: పాలనా వికేంద్రీకరణపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన వింతవాదనపై టిడిపి యువనేత లోకేష్ ఘాటుగా చురకలు వేశారు. లోకేష్ ట్విట్టర్ లో స్పందిస్తూ పాలనా వికేంద్రీకరణ అంటే ఏంటో తెలుసా... బంగాళా దుంపలు, ఉల్లిపాయలు, కందిపప్పు, పామాయిల్ పంచగలగడం... వాహ్ ముఖ్య మంత్రి గారూ... క్యాబాత్ హై... మీ వివరణకు, విజ్ఞతకు, విజన్‌కు ఓ పెద్ద నమస్కారం అంటూ సెటైర్లు వేశారు.

## అసెంబ్లీ సాక్షిగా జగన్‌రెడ్డి తప్పుడు లెక్కలు

- వాస్తవ అప్పులెంత... మీరు చూపుతున్నదెంత?
- మీరు చెప్పేది నిజమైతే పిఎజి ఎందుకు లెటర్ రాసింది?
- టిడిపి హయాంలో సగటు జిఎస్ డిపి 10.36శాతం
- వైసిపి మూడేళ్లలో సగటు జిఎస్ డిపి 6.13 శాతం
- మూలధన వ్యయం టిడిపి హయాంలో 23శాతం తక్కువ
- సరిగా కాలేజికి వెళ్తే వాస్తవ లెక్కలెంటో తెలిసేది!
- ఇంకా ఎంతకాలం తప్పుడు లెక్కలతో మోసగిస్తారు?

4



# మహాపురుషుడి మైలురాళ్లు



## భూమి శిస్తు రద్దు

వ్యవసాయ భూమికి శిస్తు
రద్దు చేసి సన్న చిన్నకారు
రైతులను ఆదుకున్న
రైతుబిడ్డ
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## పచ్చదనం-పరిశుభ్రత

ప్రజలు తమ పరిసరాలను తామే
పచ్చగా, పరిశుభ్రంగా ఉంచుకునే
విధంగా శుభ్రత, చెత్త నిర్మూలన,
ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు
లక్షలాదిమంది భాగస్వామ్యంతో
నిర్వహించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి ?

తేది : 08-11-2017
స్థలం : కడప జిల్లా, వేంపల్లి
హామీ : 1.మండలానికో వృద్ధాశ్రమం
2.ప్రతి ఒక్కరికీ అందుబాటులో వైద్యుడు

94

95% హామీల అమలు అంటే ఇదేనా?

• అందుబాటులో వైద్యులను ఉంచుతాం పెంఛన్ • రూ.2 వేలకు పెంచుతాం • ఎస్సీ కాలనీలకు ఉచితంగా విద్యుత్ • అధికారంలోకి రాగానే కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన • వేంపల్లి రచ్చబండలో వైఎస జగన్మోహన్‌రెడ్డి



## మండలానికో వృద్ధాశ్రమం

అమరావతి, ఆంధ్రప్రభ / కడప, కెఎస్ఎన్ బ్యూరో: తాను అధికారంలోకి రాగానే ప్రతి మండల కేంద్రంలోనూ ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తానని వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో భాగంగా మంగళవారం ఆయన వేంపల్లెలోని శ్రీనివాస కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన 'రచ్చబండ'లో ఆయన ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఓ 80 ఏళ్ళ వృద్ధురాలు తనకు పింఛను రావడం లేదని, ఉండటానికి ఇల్లు కూడా ➡ 7వ పేజీలో...

నేడు

మండలానికో వృద్ధాశ్రమం దేవుడెరుగు... రాష్ట్రం మొత్తం మీద ఒక్క ఆశ్రమం కూడా నిర్మించలేదు. వైద్యం అనేది ఖరీదైన వస్తువుగా మారింది.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# అసెంబ్లీ సాక్షిగా జగన్ రెడ్డి తప్పుడు లెక్కలు

(చైతన్యరథం ప్రత్యేకప్రతినిధి - అమరావతి)

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన గణాంకాలు పరిశీలిం చాక అర్థమవుతున్నదేమంటే దొంగలెక్కలు చెప్పడం లో దిట్ట అయిన ఎ2 విజయసాయిరెడ్డి ప్రభావం నుంచి ఆయన ఇంకా బయటపడలేదని స్పష్టమవుతోంది. ప్రజాస్వామ్య దేవాలయం లాంటి అసెంబ్లీలో వాస్తవ గణాంకాలను మరుగునపెట్టి తప్పుడు లెక్కలు చెప్పడం ముఖ్యమంత్రి జగన్ కే చెల్లింది. రాష్ట్ర అప్పులు, జీఎస్ డిపి, మూలధన వ్యయం తదితర అంశాల్లో పూర్తి అసత్యాలను ముఖ్యమంత్రి అలవోకగా చెప్పి తప్పుడు లెక్కల్లో తనకు మించిన దిట్ట లేరని మరోమారు నిరూపించుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రూ.16వేల కోట్ల రూపాయల లోటుతో కనీసం గూడుకూడా లేని స్థితిలో పాలనా బాధ్యతలు తీసుకున్న దార్శనిక నేత చంద్రబాబునాయుడు... అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి చెందిన గుజరాత్, మహారాష్ట్రల సరసన ఏపిని చేర్చేందుకు అహొరాత్రులు శ్రమించారు. దోపిడీ, విధ్వంసాలే ఎజెండాగా గత 40నెలలుగా పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి టిడిపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతూ తాను ఎంతో మెరుగ్గా నిలబెట్టానని సిగ్గులేకుండా చెబుతున్నారు. స్థూలంగా జగన్ రెడ్డి చెప్పినట్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటే ఉద్యోగుల పిఎఫ్ ఖాతాల నుంచి 7వేల కోట్లు, పంచాయితీల నుంచి ఆర్థిక సంఘం నిధులు 7,660 కోట్లు వారికి తెలియకుండా ఎందుకు దొంగిలించారు? రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై ముఖ్యమంత్రి చెబుతున్న తప్పుడు లెక్కలేమిటి? వాస్తవమేమిటి అన్న విషయాన్ని చైతన్యరథం ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచుతోంది.

## జిఎస్ డిపి ఎవరి హయాంలో ఎంత?

11. **Gross State Domestic Product (GSDP):** The highest growth of Gross State Domestic Product of the State was registered during the five-year period between 2004-2009. Although the residuary Andhra Pradesh registered a CAGR of 10.36% during the past five years, it needs to be qualified that this data is based on the much-criticised revised measurement formula of GDP with 2011-12 as the base year. More importantly, this

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శాసనసభలో తాముచేసిన అభివృద్ధి అభివృద్ధి వల్ల రాష్ట్రంలో జిఎస్ డిపి టిడిపి కంటే మెరుగ్గా సాధించానని తప్పుడు లెక్కలను వల్లెవేశారు. టిడిపి ప్రభుత్వం 2019లో ఇచ్చిన శ్వేతపత్రం ప్రకారం 2014-19 నడుమ సగటు రాష్ట్ర జిఎస్ డిపి 10.36శాతం కాగా, 201-22 నడుమ జగన్ రెడ్డి ప్రభుత్వ మూడేళ్ల హయాంలో సగటు జిఎస్ డిపి కేవలం 6.13శాతం మాత్రమే. టిడిపి హయాంతో పోలిస్తే వైసిపి హయాంలో జిఎస్ డిపి 5శాతానికి పైగా తక్కువగా ఉంటే ఏవిధంగా మెరుగ్గా ఉన్నామని చెబుతారు?

## మూలధన వ్యయంలో తప్పుడు లెక్కలు

టిడిపి-వైసీపీ మూలధన వ్యయ వివరాలు

| ఆర్థిక సం. | మొత్తం బడ్జెట్ అంచనాలు | మూలధన వ్యయ కేటాయింపులు (రూ.కోటలో) | వాస్తవ వ్యయం(కోట్లలో) | మూడేళ్ల సగటు |
|---|---|---|---|---|
| 2016-17 | 1,13,048 | 15,388 | 15,180(98.65%) | 76.58% (టిడిపి మూడేళ్లలో) |
| 2017-18 | 1,35,688 | 21,959 | 13,490(61.66%) | |
| 2018-19 | 1,91,063 | 28,678 | 19,976(69.66%) | |
| 2019-20 | 2,27,974 | 32,293 | 12,242(37.91%) | 53.58% (వైసీపీ మూడేళ్లలో) |
| 2020-21 | 2,24,789 | 29,907 | 18,974(63.44%) | |
| 2021-22 | 2,29,779 | 31,198 | 18,529(59.39%) | |

తెలుగుదేశం ప్రభుత్వం కంటే తమహయాంలో అధికంగా మూలధన వ్యయం చేశామని జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా అబద్దాలు చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వం మూడేళ్లలో చేసిన వాస్తవ మూలధన వ్యయం రూ.49,745 కోట్ల రూపాయలుకాగా,తాము మూడేళ్లలో రూ.55,086 కోట్లు ఖర్చుచేశానని చెబుతున్నారు. అసలు నిజమేమిటంటో బడ్జెట్ కేటాయింపుల్లో టిడిపి ప్రభుత్వం చివరి మూడేళ్లలో చేసిన సగటు మూలధన వ్యయం 76.58శాతం కాగా, వైసిపి ప్రభుత్వం మూడేళ్లలో చేసిన సగటు మూలధన వ్యయం 53.58 శాతం. అంటే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన వ్యయం కంటే 23శాతం తక్కువ ఖర్చుచేసి..తాము టిడిపి కంటే ఎక్కువచేశామని తప్పుడు లెక్కలు చెబుతున్నారు.

## రాబడుల్లోనూ తప్పుడు లెక్కలు!

వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రప్రభుత్వం రెవిన్యూ రాబడులు చాలా బాగున్నాయని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అసెంబ్లీలో సెలవిస్తున్నారు. ఉద్యోగులు పిఆర్ సి కోసం ఆందోళనలు చేసినపుడు మాత్రం కరోనా కారణంగా రాష్ట్రప్రభుత్వ రాబడులు తగ్గిపోయాయని, ఉద్యోగులు సహృదయంతో అర్థం చేసుకోవాలంటూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, సకలశాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి బీద అరుపులు అరిచారు. ఈరెండు మాటల్లో ఏది నిజమో రెండునాల్కల ముఖ్యమంత్రిగా పేరొందిన జగన్‌రెడ్డి సమాధానం చెప్పాల్సి ఉంది. రాష్ట్రంలో ఏ క్షణానైనా ఫైనాన్షియల్ క్రాష్ సంభవించవచ్చని ప్రముఖ జాతీయ దినపత్రిక వార్తాకథనం ప్రచురించింది. ముఖ్యమంత్రి తప్పుడు గణాంకాలు మాని వాస్తవాన్ని ప్రజల ముందుంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అప్పుల విషయంలో అసలు లెక్కలేమిటి?

| S NO | AP DEBT POSITION AS ON 31.08.2022 | Rs in Crores | |
|---|---|---|---|
| | | Amount | Amount |
| A | Debt before state bifurcation | | |
| | Opening debt as on 31.03.2009 | | 76,536 |
| | Shri K Rosaiah | 25,565 | |
| | Shri N Kiran Kumar Reddy | 45,949 | |
| | Corporation Debts | 31,153 | |
| | Debt during 01.04.2009 to 31.05.2014 | | 1,02,667 |
| | Combined State debt since 1956 to 31.05.2014 | | 1,79,203 |
| | Combined State debt shared to TS @ 41.737% of Rs 1,79,203 = Rs 74,794 | | |
| | Combined State debt shared to AP @ 58.263% of Rs 1,79,203 = Rs 1,04,409 | | |
| | Debt share allocated to AP at the time of bifurcation A | | 1,04,409 |
| | | | |
| B | TDP Regime | | |
| | Govt Debt | 1,53,713 | |
| | Corporation Debts | 31,373 | |
| | Outstanding's to Contractors and Suppliers (approx) | 25,000 | |
| | Debt during TDP B | | 2,10,086 |
| | | | |
| C | YCP Regime | | |
| | Govt Debt | 2,04,746 | |
| | Corporation Debts (some GO's are concealed) Note 1 | 1,41,761 | |
| | Outstanding's Bills (contractors, suppliers, power etc, approx) | 1,31,000 | |
| | Outstanding's to Outsourced and Contract employees (approx) | 20,650 | |
| | Various fixed deposits taken from various institutions (approx) | 9,580 | |
| | Public Account funds taken (approx) | 19,200 | |
| | Funds drawn from Panchayati Accounts (15th FC funds) Note 2 | 7,660 | |
| | Liquor Bonds | 8,305 | |
| | Debt during YCP Regime C | | 5,42,902 |
| | Total debt as on 31.08.2022 A+B+C = D | | 8,57,397 |

Source

Note1: MS 28, 05.09.19, 32, 23.09.19, 43, 10.10.19, 47, 12.11.19, 38, 29.11.19, 42, 31.12.19

MS 01/23.01.20, 10/30.03.20, 12/31.03.20, 100/31.03.20, 12/14.06.20, 37/21.07.20,

24/28.09.20, 92/03.11.20, 27/08.12.20, 01/05.01.2021, 02/06.03.21, 23/24.03.21, 06/30.07.21

Note 2: Unstarred Q No 394 dt 01.12.2021 in Rajya Sabha by Shri V Vijaya Sai Reddy, MP

Note 3: The government keeps GO's hidden since 17.08.2021; www.goir.ap.gov.in

Note 4: Budgets & CAG reports taken as source

*Compiled by G V Reddy, TDP National Spokesperson*

ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో చెప్పిన లెక్కల ప్రకారం విభజన నాటికి రాష్ట్రరుణాలు రూ.1.26 లక్షల కోట్లు. టిడిపి ప్రభుత్వం దిగి పోయే నాటికి రూ.2.69 లక్షల కోట్లు. అంటే ఏడాదికి చేసిన అప్పు కేవలం రూ.28,600 కోట్లు. ఆయన చెబుతున్న ప్రకారం వైసిపి ప్రభుత్వం ఈ ఏడాది మార్చినాటికి రాష్ట్ర అప్పు 3.82 లక్షల కోట్లు. అంటే మూడేళ్లలో చేసిన బడ్జెటరీ అప్పులు 1.13లక్షల కోట్లు. అంటే సగటున వైసిపి ప్రభుత్వం చేసిన అప్పు రూ. 37,666 కోట్లు. జగన్ రెడ్డి లెక్కల ప్రకారం 37,666 కోట్ల కంటే టిడిపి హయాంలో ఏడాదికి చేసిన 28,600 కోట్ల రూపాయల అప్పు ఎక్కువ.

వాస్తవానికి జగన రెడ్డి అప్పులపై చెబుతున్నవన్నీ తప్పుడు లెక్కలే. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటివరకు బడ్జెట్ లో చూపిన అధికారిక అప్పులతోపాటు బడ్జెట్ లో చూపని వివిధ మార్గాల ద్వారా తెచ్చిన అప్పులు, కాంట్రాక్టర్లకు చెల్లించని బిల్లులు అన్నీ కలిపి రాష్ట్రప్రభుత్వ వాస్తవ అప్పు 8.60లక్షల కోట్లు. బడ్జెట్ తో సంబంధం లేకుండా జగన్ రెడ్డి చేసిన అడ్డగోలు అప్పులపై 6-5-2022న ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి ఒకలేఖ రాస్తూ... రాష్ట్ర ప్రభుత్వం ఏ సోర్సు ద్వారా రుణాలు తెచ్చినప్పటికీ తమకు వివరాలు అందజేయాలని ఓ లేఖరాసింది. సంబంధిత లేఖకు ఇంతవరకు రాష్ట్రప్రభుత్వం నుంచి సమాధానం లేదు. తప్పుడు లెక్కలకు అలవాటుపడిన జగన్ రెడ్డి ప్రభుత్వం వాస్తవాలను మరుగునపెట్టి గత ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

प्रधान महालेखाकार (लेखा एवं हक.) कार्यालय
आंध्र प्रदेश, विजयवाड़ा - ५२० ००२.
OFFICE OF THE PRINCIPAL ACCOUNTANT GENERAL (A&E)
ANDHRA PRADESH, VIJAYAWADA - 520 002.

PAG(A&E)/AP/AAD-II/FA 2021-22/2022-23/31030 Date: 06/05/2022

To
Secretary to Government (B.F),
Finance Department, 2nd Block, 1st Floor,
Room No 256, A.P Secretariat Office, Velagapudi
Email: secyfinancebaf@gmail.com

Sub: Off Budget Borrowings- Information called for- Reg

...

# రెండోరోజు స్తంభించిన ఉభయసభలు

- అసెంబ్లీలో టిడిపిసభ్యుల సస్పెన్షన్
- బాదుడే బాదుడుపై వినూత్న నిరసన
- ధరలు దిగిరావాలంటే జగన్ పోవాల్సిందే
- ప్లకార్డులతో హోరెత్తించిన టిడిపి సభ్యులు




అమరావతి: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ శాసన సభాపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు, తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నేతృత్వంలో తెలుగుదేశం శాసనసభా పక్షం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ అధికారపక్షానికి ముచ్చె మటలు పోయిస్తున్నారు. టిడిపి సభ్యులు ఎప్పుడు ఏరూపంలో ప్రజాసమస్యలపై ఆందోళనచేపడతారు. అసెంబ్లీ సాక్షిగా ఎప్పుడు నిలదీస్తారోనన్న భయంతో పాలకపక్షం వణికిపోతోంది. అసెంబ్లీలో వరుసగా రెండోరోజు శుక్రవారం జగన్‌రెడ్డి ప్రభుత్వ బాదుడేబాదుడుపై టిడిపి సభ్యులు చేపట్టిన ఆందోళనతో సభ దద్దరిల్లింది. ప్రశ్నోత్తరాల సమయాన్ని అడ్డగించి స్పీకర్ పోడియంను ముట్టడించారు. దీంతో స్పీకర్ తమ్మినేని టిడిపి సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేశారు. అసెంబ్లీలో బాదుడేబాదుడు అంటూ టీడీపీ సభ్యుల నినాదాలు మధ్యే బిల్లుల అధికారపార్టీ బిల్లులను ఆమోదించుకుంది. మధ్యాహ్నం 11.40గంటల ప్రాంతంలో అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యులను ఒక రోజు సస్పెండ్ చేశారు. మీకు రోజూ ఇదో ఆటగా మా రింది... ఫుల్ దెమ్ అవుట్ అంటూ స్పీకర్ తమ్మి నేని మార్షల్స్‌ను ఆదేశించారు. టీడీపీ సభ్యుల సస్పెన్షన్? సమయంలో స్పీకర్ తడబడ్డారు.సస్పెన్షన్ లిస్టులో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పేరుచేర్చి నాలుక కరుచుకొని బాలకృష్ణ సభలో లేరని తెలిసి సరి చేసుకున్నారు.

**కడప స్టీల్ ప్లాంట్ ఏమైంది?: అచ్చెన్నాయుడు**

అంతకుముందు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కడప స్టీల్ ప్లాంట్పైం టీడీపీ నేత అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... విభజన చట్టంలో స్పష్టంగా హామీ ఇచ్చారు, దాని పురోగతి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదు, కడప స్టీల్ప్లాంట్లని కేంద్రాన్ని ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. పారిశ్రామికాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించడం లేదు. కడప స్టీల్ ప్లాంట్ మూడేళ్లు అవుతున్నా ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తున్నా అధికారపార్టీ మాట్లాడటం లేదని దుయ్యబట్టారు.

**మండలిలో లోకేష్ ఆగ్రహం**

మండలిలో అధికార-ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వ్యవసాయంపై చర్చ సమయంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నారని వైసీపీ సభ్యులు వ్యాఖ్యానించడంతో యువనేత లోకేశ్, టీడీపీ ఎమ్మెల్సీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దమ్ముంటే ఆ మాట ఎక్కడ అన్నారో చూపించాలని లోకేశ్ సవాల్ విసిరారు. ఆధారాలు అంటే ఎక్కడ నుంచి తెస్తామంటూ వైసీపీ మంత్రులు టాపిక్ డైవర్ట్ చేసే ప్రయత్నం చేశారు. చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడలేదంటూ పలాయనం చిత్తగించారు. వైసీపీ వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ ఎమ్మెల్సీలు పోడియంను చుట్టుముట్టారు. వైసీపీ పాలనలో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందంటూ నినాదాలు చేశారు. వైసీపీ..రైతు వ్యతిరేక ప్రభుత్వం అంటూ నిప్పులు చెరిగారు.

**లోకేష్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడుపై నిరసన**

రెండురోజైన శుక్రవారం బాదుడేబాదుడుపై నారా లోకేష్, అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీవరకు కాలినడకన వెళ్లిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాలినడకన నిరసన ప్రదర్శన చేశారు. ధరలు దిగిరావాలి అంటే జగన్ దిగిపోవాలంటూ తెలుగుదేశం నినాదాలు చేశారు. ప్రజలపై నిత్యావసరాల బాదుడు తగ్గించేలా చర్యలు డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద టిడిపి శాసనసభ పక్షం నిరసన ప్రదర్శన చేశారు. ధరలు ఆకాశంలో... జగన్ ప్యాలస్‌లో అంటూ నినదించారు. చెత్త పై పన్నేసిన చెత్త సిఎం జగన్ అని ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు. పెట్రోల్, డీజిల్‌పై బాదుడే బాదుడు అంటూ దుయ్యబటారు. షాక్ కొట్టేలా విద్యుత్ ఛార్జీలు పెంచారని, ఇసుకను బంగారం చేసిన తుగ్లక్ అని మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ఓటిఎస్‌తో పేదల్ని దోచేశారని, ఇంటి పన్ను పెంచి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జే బ్రాండ్స్‌తో ప్రజల రక్తం తాగుతున్నారని నేతలు ఆరోపించారు. ఆర్టీసి ఛార్జీలు బాదుడే బాదుడు అంటూ ప్లకార్డుల ప్రదర్శన ప్రదర్శన నిర్వహించారు.

# బిసిల అండతోనే అధికార పగ్గాలు చేపడతాం!

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబునాయుడు
- కేంద్ర కార్యాలయంలో బిసి సెల్ కన్వీనర్ల సదస్సు



అమరావతి: తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంతో బిసిలకు అధికారంలో సముచితమైన వాటా లభించిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి విభాగం లోగోను అధినేత చంద్రబాబునాయుడు పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నెముక అని అన్నారు. బిసిలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అండతోనే రాష్ట్రంలో తిరిగి అధికారపగ్గాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర బీసీ విభాగం కన్వీనర్ల సమావేశం కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, 2024 ఎన్నికల్లో బిసి లంతా తెలుగుదేశం పార్టీ వెంటే నిలవాలని కోరారు.

చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసే వరకు రాష్ట్రంలోని బి.సి లంతా ఐకమత్యంగా పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు రావడానికి బిసి విభాగం నిర్వహించాల్సిన పాత్రపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, హెచ్ఆర్‌డి విభాగం చైర్మన్ రామాంజనీయులు, సభ్యుడు ఎస్‌పి సాహెబ్, పార్టీ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ శిష్టకర్ణాలు సాధికారిక కన్వీనర్ అక్కు మహంతి రాజా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల బిసి విభాగం కన్వీనర్లు, 50 బిసి కులాల ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# విభజన చట్టం హామీలు సాధించడంలో జగన్ ప్రభుత్వం విఫలం

- సొంత జిల్లాకు ఒక్క పరిశ్రమ తెచ్చుకోలేని స్థితి: అచ్చెన్నాయుడు
- ఎక్కడికి వెళ్లినా బాదుడే బాదుడు: నిమ్మల రామానాయుడు
- తరలిపోయిన పరిశ్రమలు: బుచ్చయ్య చౌదరి
- రాష్ట్రాన్ని నిండా ముంచిన జగన్‌రెడ్డి : చినరాజప్ప



**అమరావతి:** విభజన చట్టంలో పొందుపరచిన అంశాలను సాధించుకోవడంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శాసనసభ నుంచి సస్పెండ్ అయిన అనంతరం శుక్రవారం శాసన సభ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడున్నర సంవత్సరాల్లో జగన్‌రెడ్డి అనేక సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అయితే అక్కడే నివాసం ఉంటున్నట్లు తెలిపారు. కడపకు స్టీల్ ప్లాంట్ కావాలని విభజన చట్టంలో మీరే పెట్టారని, కోరిన విధంగా ఆంధ్రప్రదేశ్‌కు స్టీల్ ప్లాంట్ ఇవ్వండని ఒక్క రోజైనా ఒక్క వినతి పత్రంఅయినా ఇచ్చారా అనిప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ఇవ్వమని కేంద్రాన్ని అడగకుండా ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోకే ఒక్క పరిశ్రమ తీసుకురాలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని చెప్పారు. సిగ్గు లేకుండా అసెంబ్లీలో పారిశ్రామిక విధానంపై చర్చపెట్టారని విమర్శించారు. సమయం వృధాయే తప్ప దానివల్ల ఏమీ ఉపయోగంలేదన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ దేవుడెరుగు, విశాఖ స్టీల్ ప్లాంట్ అటకెక్కే పరిస్థితికి వచ్చిందన్నారు. దీనికి జగన్, ఈ ప్రభుత్వమే కారణ మన్నారు. ఈ విషయాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్ప లేక పిట్టకథల మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆవు తెల్లగా ఉండును, నాలుగు కాళ్లుండును, పాలిచ్చును అని ఆవు కథ చెబుతున్నారని మండిపడ్డారు. ఈ కథే ఈ మూడున్నర సంవత్సరాల నుంచి చెబుతున్నారు తప్ప ఒక మంచి కార్యక్రమం ఈ రాష్ట్రానికి చేశాం అని చెప్పే పరిస్థితి లేద చెప్పారు. ఆడలేనమ్మ మద్దెల ఓడు అన్నట్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక కరోనాపైకి నెపంనెడుతున్నారని ధ్వజమెత్తారు. అసమర్థులే ఇలాంటి మాటలు మాట్లాడతారని, జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధిలో అగ్రగణ్యులు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## తరలిపోయిన పరిశ్రమలు: బుచ్చయ్య చౌదరి

ప్రభుత్వ నిర్వాకం వల్ల పరిశ్రమలన్నీ తరలిపోయాయని టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చెప్పారు. రాష్ట్రాన్ని అంధకార ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. ఈ మూడు సంవత్సరాల్లో వైసీపీ సాధించిందేమీ లేదని,జే ట్యాక్సులు వేసి ఇబ్బంది పెట్టారని వివరించారు. పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురిచేసి తరలివెళ్లేలా చేశారని మండిపడ్డారు. టీడీపీ ఐదు సంవత్సరాలపాటు కష్టపడి పారిశ్రామిక విధానానికి రూపకల్పన చేసిందని, రూ.15 లక్షల కోట్లతో పరిశ్రమలు వచ్చేలా ఎంఐఎలు కుదుర్చుకుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అంతకు ముందు వచ్చిన పరిశ్రమలు తరలిపోయాయని చెప్పారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన లెక్కల ప్రకారం 2014-19 మధ్య 53శాతం వృద్ధిరేటు పెరిగిందని, 2020-21 వరకు-3.26శాతం వృద్ధిరేటని తెలిపారు. 39,213 మధ్య,చిన్నతరహా పరిశ్రమలు,ఎల్‌ఎంలు 217మొత్తం 39,450 పరిశ్రమలద్వారా 5,13,351మందికి ఉద్యోగాలు ఇచ్చామని మోసపూరిత ప్రకటనలిస్తున్నారని మండిపడ్డారు.

వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న అమర్ రాజా బ్యాటరీస్,జువారీ సిమెంటును మూసివేసే ప్రయత్నాలు చేశారని దుయ్యబట్టారు. దీంతో పారిశ్రామివేత్తలు భయపడి తమ పరిశ్రమలను తరలించేస్తున్నారని చెప్పారు. ఈ మూడున్నర సంవత్సరాల్లో ఏం సాధించారో చెప్పాలన్నారు. తెలుగుదేశం హయాంలో రూ.65,307కోట్లు ఎఫ్‌డీఐలు వస్తే,వైసీపీ ఈ మూడున్నరేళ్లలో రూ.2,114కోట్లు తెచ్చినట్లు తెలిపారు. ఉపాధి అవకాశాలు లేవని, పారిశ్రామికులకు కనీస సదుపాయాలు కల్పించలేకపోవడంతో పరిశ్రమలు తరలిపోయినట్లు తెలిపారు. అమర్ రాజా లిథియం బ్యాటరీస్, 17కియా అనుబంధ సంస్థలు, ప్రకాశం జిల్లాలోని ఆసియా బల్ప్ ఫ్యాక్టరీ, విశాఖపట్నంలోని అదానీపరిశ్రమ,రిలయన్స్ ఎలక్ట్రానిక్‌పరిశ్రమ,లూలూ గ్రూప్, బీఆర్, హెచ్‌సీఎల్, ఐబీఎం, హెచ్‌ఎస్‌బీసీ, ఏసియన్ బ్యాంక్ తరలిపోయినట్లు వివరించారు. విశాఖ రుషికొండలో ఐటీ టవర్స్ నిర్మాణం చేస్తుంటే దాన్ని ఆపేశారన్నారు. దీంతో 14కంపెనీలు తరలిపోయినట్లు తెలిపారు. గన్నవరం మేధా టవర్స్ పక్కకు వెళ్లిపోయిందని చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా కుదేలు చేశారన్నారు. మూడు రాజధానుల ముచ్చట తెచ్చారని, కాకినాడ సెజ్‌లో ఫార్మాకంపెనీలు రాకూడదని అడ్డు తగిలినట్లు తెలిపారు. నేడు అక్కడ హెటిరోకి ఏవిధంగా పర్మిషన్ ఇస్తున్నారని ప్రశ్నించారు. కార్మికులందరూ వీధినపడేలా చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే పెట్టుబడులు ఎందుకు తరలిపోయాయని అడిగారు. తెలుగుదేశం హయాంలో గ్రీన్ కోకు అనుమతిస్తే, దాన్ని రద్దు చేసి లంచాలు పుచ్చుకుని మళ్లీ ఇచ్చినట్లు తెలిపారు. జే ట్యాక్సు వల్ల పరిశ్రమలు వెనక్కి పోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. రిలయన్స్ కంపెనీల పెట్టుబడులు తరలిపోయాయని, వెనుకబడిన రాయలసీమకు వచ్చే పరిశ్రమలన్నీ వెనక్కి పోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మైనింగ్‌మాఫియా రాజ్యమేలుతోందన్నారు. పర్యవసానంగా పారిశ్రామిక రంగం దేలైపోయిందన్నారు. ఇసుక మాఫియాతో రాష్ట్రంలో నిర్మాణ రంగం దెబ్బతిందని, రాష్ట్రం దివాళాతీసే పరిస్థితికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి మన నెత్తిన భారం వేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగభృతి లేకుండా చేశారని, నిరుద్యోగులు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసకట్టారని బుచ్చయ్య చౌదరి చెప్పారు.

## రాష్ట్రాన్ని నిండా ముంచిన జగన్‌రెడ్డి: చినరాజప్ప

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నానని గొప్పలు చెప్పి జగన్ రాష్ట్రాన్ని నిండా ముంచుతున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మండిపడ్డారు. చంద్రబాబునాయుడు సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. జగన్ ఆసరా అని చెప్పి టోకరా వేశాడని విమర్శించారు. జగన్ తన సాక్షి పత్రికకు వేల కోట్ల రూపాయలు దోచిపెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రచార ఆర్భాటాలకే దబ్బంతా తగలేస్తున్నాడని చినరాజప్ప మండిపడ్డారు.

## ఎక్కడికి వెళ్లినా బాదుడే బాదుడు: నిమ్మల రామానాయుడు

రాష్ట్రంలో ఏ వీధి, గ్రామ, మండలానికి వెళ్ళినా బాదుడే బాదుడు అనే మాట వినిపిస్తోందని శాసన సభలో తెలుగుదేశంపార్టీ ఉపనేత నిమ్మల రామానాయుడు అన్నారు. మహిళలు, పేదలు, మధ్యతరగతి వర్గాల పక్షాన టీడీపీ అసెంబ్లీలో మాట్లాడుతుంటే సహకరించలేదని చెప్పారు. ప్రజలపై అప్పులు, పన్నులు తడిసి మోపెడౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ సజావుగా జరగడానికి తెలుగు దేశం పార్టీ తరపున తాము ఎంతో సహకరించినట్లు తెలిపారు.

కొశ్చన్ అవర్ జరగాలని అనేక విధాలుగా స్పీకర్‌కు సహకరించామని చెప్పారు. తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని, మద్యపాన నిషేధంపై చర్చ తీర్మానాన్ని తిరస్కరించారని మండిపడ్డారు. ఈ చర్చలను ఆయనఖండించారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి పేదలపై ఒక్క రూపాయి కూడ భారం మోపనని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాటతప్పి, మడమ తిప్పారని ధ్వజమెత్తారు. ఇసుక, సిమెంటు, ఐరన్,లిక్కర్, నిత్యవసర సరుకులైన కంది పప్పు, ఉప్పు, మంచినూనె పాకెట్, ఆర్టీసీ ఛార్జీలు, కరెంటు ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరుగుదొడ్లపై, వీధిలైట్లపై అన్నింటిపైనా బాదుడే బాదుడని వివరించారు. 7సార్లు కరెంటుచార్జీలు పెంచారని, ఆక్వా రైతులకు అందే విద్యుత్ సబ్సిడీని ఎత్తేశారని, ఈ తుగ్లక్ పాలనలో బతకడం భారమైందని చెప్పారు. గాలి,జుట్టుపై తప్పించి చెత్తపై కూడా ఈ చెత్త ముఖ్యమంత్రి పన్ను విధిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ ఎమ్మెల్యేలు,మంత్రులు గడప గడపకి కార్యక్రమానికి వెళ్తుంటే చీపురు కట్ట తీసుకొని ప్రజలు తిరగబడుతున్నారని రామానాయుడు చెప్పారు.

# ఉత్సాహంగా 5వ రోజు మహాపాదయాత్ర



అమరావతి: ఐదున్నర కోట్ల ఆంధ్రుల రాజధానిగా అమరావతిని కొనసాగించాలని కోరుతూ జరుగుతున్న అమరావతి టు అరసవెల్లి మహాపాదయాత్ర 2.0 5వ రోజు జయప్రదమైంది. కొల్లూరులో యాత్రను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కొల్లురు నుండి దోనేపూడి, వెల్లటూరు, బట్టిప్రోలు, ఐలవరం మీదగా గుడవల్లి చేరుకుంది. నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి అమరావతి ఉద్యమాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను అమరావతి జే.ఎ.సి నేతలు ఈ సందర్భంగా ఖండించారు. వెయ్యి రోజులుగా చేస్తున్న పాదయాత్రను కృత్రిమ పోరాటంగా మాట్లాడడం, డ్రామాలు అడుతున్నారంటూ మాట్లాడడం చూస్తుంటే ఆయనకు మతి భ్రమించిదేమోనన్న అనుమానం కలుగుతుందనన్నారు. గతంలో న్యాయస్ధానం టు దేవస్ధానం చేసినప్పుడు సర్కారు అనేక అడ్డంకులు సృష్టిన్చినా, ప్రజల నుండి మద్దతు లభించిందని, నేడు అమరావతి నుండి అరసవెల్లి మహాపాదయాత్ర చేస్తుంటే యాత్రను అవహేళన చేస్తూ మాట్లాడడం విని ప్రజలు తనను ఏవగించుకుంటున్నారని వారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా జగన్ రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేపట్టారని నాటి ప్రభుత్వం పాదయాత్రకు అనుమతినిచ్చిందని కానీ శాంతియుతంగా చేస్తున్న తమ యాత్రపై జగన్‌తో పాటు, తన మంత్రివర్గం, ఎమ్మేల్యేలు విషం చిమ్మే విధంగా మాట్లాడడం, యాత్రపై వివిధ ప్రాంతాల్లో విద్వేషం రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. యాత్రకు సంఘీభావంగా పాల్గొన్న మాజీ మంత్రి నక్క ఆనందబాబు మాట్లాడుతూ రాజధాని కడితే చంద్రబాబు నాయుడుకి పేరు వస్తుందనే భాధతో జగన్ డ్రామాలు అడుతున్నాడని, కేంద్ర కూడా ఈ రోజు విడుదల చేసిన మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఇవ్వడం హర్షంచదగిన విషయమని అన్నారు. మళ్లీ గెలుపుకోసం విశ్వప్రయాత్నాలు చేస్తున్న జగన్‌కి రాజధాని విషయంలో ప్రజలు సరైన బుద్ధి చెబుతారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎంపీ మాల్యాద్రి శ్రీరాంతో పాటు సిపిఎం నేతలు, సిపిఐ నేతలు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర తమ గ్రామాల్లోకి ప్రవేశిస్తున్న సమయంలో ప్రజలు యాత్రలో స్వామి వారి రధానికి హారతులు పట్టారు.

## జేపసీ నేత శివారెడ్డి మాట్లాడుతూ...

మహా పాదయాత్రకు రైతులు, రైతు కూలీలు బ్రహ్మరథం పలుకుతున్నారు. రాజధానిని కాపాడుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అందరూ మద్దతు తెలుపుతున్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌కు ఏం మాట్లాడాలో తెలియక అమరావతిపై విషం చిమ్ముతున్నారు. ఈ మూడేళ్ళలో రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి చేశారా? మీరు వెళ్తే ఉత్తరాంధ్ర ప్రజలు ఊరుకుంటారా అని సీఎం అనడం దేనికి సంకేతం? అశేష ప్రజాదరణ పొందడం చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు. ఇప్పటికైనా జగన్ ప్రజల ఆకాంక్షను గుర్తించాలి. ప్రజా రాజధానిగా అమరావతినే కొనసాగిస్తానని ప్రకటించాలి. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో మీకు బుద్ధి చెప్పి తీరుతాం.

## జేపసీ నేత పద్మావతి మాట్లాడుతూ...

మేము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి భూములు ఇచ్చాము. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలు మా పాదయాత్రకు నీరాజనాలు పలుకుతున్నారు. మీ మంత్రులు మాత్రం మాపై విషం చిమ్మడం, మహిళలను అవమానకరంగా మాట్లాడడం సరికాదు. మూడేళ్ళలో ఒక్క ఇటుక కూడా వేయకుండా.. ఇక్కడ అభివృద్ధి సాధ్యం కాదనడం జగన్‌కు తగదు. మాట్లాడితే కేంద్రం నిధులు ఇవ్వట్లేదు అంటున్నాడు. నువ్వు పని మొదలు పెడితే కదా నిధులు ఇవ్వడానికి. ఇప్పటికైనా మా మనోభావాలను గౌరవించి అమరావతినే రాజధానిగా కొనసాగించాలి.

## జేపసీ నేత చిలకా బసవయ్య మాట్లాడుతూ...

అమరావతిపై విషం చిమ్మడానికే జగన్ అసెంబ్లీ సమావేశాలు పెట్టినట్లు కనిపిస్తోంది. ఎక్కడైనా ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలు, దళితుల సమస్యలపైన ప్రస్తావనే లేదు. మహిళల చేస్తున్న పాదయాత్రపై విషం చిమ్మడం సరికాదు. అసెంబ్లీ సమావేశాలకు పెట్టె వృధా ఖర్చు అమరావతి ప్రాంతంలో ఉన్న పేద వారి అభ్యున్నతికి ఉపయోగించండి. అసైన్డ్ రైతులకు కవులు సొమ్ము వేయండి. భూమిలేని పేదలకు ఇస్తానన్న అమరావతి పెన్షన్ 5వేలు అమలు చేయండి. అసెంబ్లీ సమావేశాల పేరుతోసమయాన్ని వృధా చేయడం మానేసి ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని జగన్‌నుకోరుతున్నాం. మేము నిస్వార్థం గా చేస్తున్న పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా పూల వర్షంతో మద్దతు తెలుపుతున్నారు. ఇకనైనా విషం చిమ్మడం మానేసి మా పాదయాత్రకు సహకరించండి.












సీబీఐ, ఈడీలపై ఒత్తిడి పెంచే బదులు

# దేశాభివృద్ధిపై దృష్టిపెట్టండి

### మోదీ ప్రభుత్వానికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సలహా



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. సీబీఐ, ఈడీలపై ఒత్తిడి పెంచేబదులు దేశాభివృద్ధిపై దృష్టిపెడితే మంచిదని ఆయన కేంద్రానికి సలహా ఇచ్చారు. మద్యం కుంభకోణం ఏంటో తనకు అర్థం కావడం లేదన్నారు. సీబీఐ దాడుల్లో డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ఇంట్లో ఏమీ లభించలేదని గుర్తు చేశారు. సిసోడియా తప్పు చేసినట్లు తేలితే సోమవారం లోగా ఆయనను అరెస్ట్ చేయాలని లేకుంటే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈడీ, సీబీఐ పేరుతో ప్రతి ఒక్కరినీ కేంద్ర ప్రభుత్వం భయపెడుతోందన్నారు. ఎవరైనా తప్పు చేస్తే అరెస్ట్ చేయాలేగానీ వ్యక్తులపై సీబీఐ, ఈడీలను ప్రయోగిస్తూ పోతే దేశాభివృద్ధి సాధ్యంకాదని చెప్పారు.



## లక్నోలో గోడ కూలి తొమ్మిది మంది దుర్మరణం

లక్నో: భారీ వర్షాల కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నో కంటోన్మెంట్ ప్రాంతం దిల్‌కుషాలో శుక్రవారం తెల్లవారుజామున గోడ కూలి తొమ్మిది మంది దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కొంతమంది కార్మికులు దిల్‌కుషా ప్రాంతంలోని ఆర్మీ ఎన్‌క్లేవ్ వెలుపల గుడిసెలలో నివసిస్తున్నారని, రాత్రిపూట భారీ వర్షాల కారణంగా ఆర్మీ ఎన్‌క్లేవ్ సరిహద్దు గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు జాయింట్ పోలీసు కమిషనర్ పీయూష్ మోర్డియా తెలిపారు. తాము మేము తెల్లవారుజామున 3 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నామని, శిథిలాల నుండి తొమ్మిది మృతదేహాలను బయటకు తీశామని చెప్పారు. ఒక వ్యక్తిని సజీవంగా రక్షించామన్నారు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. మృతుల్లో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. ఈ ప్రమాదం జరగడం విచారకరమని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. కాగా, భారీ వర్షాలు కురుస్తున్నందున శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివశించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లక్నో జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది.

# ప్రపంచ సంపన్నుల్లో అదానీ నెం.2

### 8వ స్థానంలో ముఖేశ్ అంబానీ

న్యూఢిల్లీ: ప్రపంచ కుబేరుల్లో మొదటి పది స్థానాల్లో ఇద్దరు భారతీయులు ఉన్నారు. అదానీ గ్రూప్ అధినేత గౌతం అదానీ అత్యంత వేగంగా ప్రపంచ కుబేరుల్లో రెండో స్థానానికి ఎదిగారు. రియల్-టైమ్ బిలియనీర్ ర్యాంకింగ్స్‌లో 155.5 బిలియన్ల డాలర్ల



నికర విలువతో ప్రపంచంలోని రెండవ అత్యంత సంపన్న వ్యక్తిగా నిలిచినట్లు ఫోర్బ్స్ శుక్రవారం ప్రకటించింది. అమెజాన్ బాస్ జెఫ్ బేజోస్, లూయిస్ విట్టాన్ ఓనర్ బెర్నార్డ్ అర్నాల్ట్‌ను కూడా అదానీ దాటేశారు. ప్రపంచ నెంబర్ ఒన్ సంపన్నుడైన ఎలన్ మస్క్ ఆస్తుల విలువ 273.5 బిలియన్ల డాలర్లకు చేరింది. గత నెలలో మూడవ స్థానంలో ఉన్న అదానీ లూయిస్ విట్టాన్ ఓనర్‌ను వెనక్కు నెట్టేసి రెండవ స్థానానికి ఎగబాకారు. అర్నాల్ట్ 153.5 బిలియన్ల డాలర్లతో మూడవస్థానంలో ఉన్నారు. బేజోస్ 149.7 బిలియన్ల డాలర్ల విలువైన ఆస్తులతో నాలుగవ స్థానంలోకి వెళ్లారు. అదానీ ఈ ఏడాది ఫిబ్రవరిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీని అధిగమించి ఆసియాలో అత్యంత ధనవంతుడయ్యారు. ముఖేశ్ అంబానీ ఇప్పుడు 92బిలియన్ల డాలర్లతో 8వ స్థానంలో నిలిచారు.

అదానీకి ఏడు పబ్లిక్‌లిస్టింగ్ కంపెనీలు ఉన్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మైనింగ్, ఎనర్జీ తదితర రంగాల్లో ఆయన పెట్టుబడులు పెట్టారు. విమానాశ్రయాలు, సిమెంటు, కాపర్ రిఫైనింగ్, డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్, పెట్రోకెమికల్ రిఫైనింగ్, రోడ్లు, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో కూడాఆయన పెట్టుబడులు పెట్టారు.ఇటీవల ఆయన టెలికాంస్పేస్ రంగంలోకి కూడా అడుగుపెట్టారు. అదానీ గ్రూపు గ్రీన్ ఎనర్జీకోసం దాదాపు70బిలియన్ల డాలర్లు ఖర్చు చేయనున్నది. 1988లో కళాశాల విద్యను మధ్యలోనే ఆపేసి తన తండ్రి వస్త్ర వ్యాపారాన్ని కాదని తొలుత వజ్రాల వ్యాపారం మొదలుపెట్టారు.ఆ తరువాత బొగ్గు వ్యాపారంలోకి అడుగుపెట్టినతరువాత అదానీదశ తిరిగింది.

# లాలూ ప్రసాద్‌కు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

### చికిత్స కోసం సింగపూర్ వెళ్లనున్న ఆర్జేడీ అధినేత



పట్నా: ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వైద్య చికిత్స నిమిత్తం సింగపూర్ వెళ్లేందు సీబీఐ కోర్టు అనుమతించింది. పశుగ్రాస కుంభకోణం కేసుల్లో దోషిగా తేలిన లాలూ ప్రసాద్ పాస్‌పోర్టును తిరిగి ఇచ్చివేయాలని సీబీఐ కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో లాలూ విదేశీ పర్యటనకు మార్గం సుగమమైంది.

కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న లాలూకు ఈనెల 24న సింగపూర్‌లోని నెఫ్రాలజిస్ట్ అపాయింట్‌మెంట్ లభించింది. దాంతో వైద్యచికిత్స నిమిత్తం సింగపూర్ వెళ్లేందుకు తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని ఈ నెల 13న లాలూ ప్రసాద్ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాంచీలోని ప్రత్యేక న్యాయస్థానం సీబీఐ అభ్యంతరాల ను తోసిపుచ్చి లాలూకు పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.








# జెలెన్స్కీ ప్రసంగానికి అనుకూలంగా భారత్ ఓటు

యునైటెడ్ నేషన్స్: రష్యా - ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ అధ్యక్షుడి వర్చువల్ ప్రసంగానికి భారతదేశంతో సహా వందదేశాలు అనుకూలంగా ఓటువేశాయి. 193మంది సభ్యులతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఉన్నత స్థాయి నేతల ప్రసంగానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని అనుమతించే విషయమై ఓటింగ్ జరపగా భారత్‌తో సహా 101దేశాలు ఆయనకు అనుకూలంగా ఓటువేశాయి. రష్యా దండయాత్ర తర్వాత జరిగిన యుద్ధాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉన్నందున ఉక్రెయిన్ ప్రెసి డెంట్ వోలోడిమిర్ జెలెన్స్కీ వచ్చే వారం అత్యున్నత స్థాయి యుఎన్ జనరల్ అసెంబ్లీ సెషన్‌లో ముందస్తుగా రికార్డ్ చేసిన వీడియో ప్రసంగానికి భారతదేశంతో సహా 101దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి.

193 మంది సభ్యుల జనరల్ అసెంబ్లీ వీడియో స్టేట్ మెంట్ ద్వారా ఉన్నతస్థాయి జనరల్ డిబేట్‌లో ప్రపంచ నాయకులను ఉద్దేశించి జెలెన్స్కీని అనుమతించే నిర్ణయంపై శుక్రవారం ఓటింగ్ నిర్వహించారు. బెలా రస్, క్యూబా, ఎరిట్రియా, రష్యా, సిరియాతో సహా అనుకూలంగా 101 ఓట్లు, వ్యతిరేకంగా ఏడు ఓట్లు వచ్చాయి. 19 మంది గైర్హాజరయ్యారు.

# తీవ్రవాదం, ఉగ్రవాదాలకు వ్యతిరేకంగా ఉమ్మడిపోరు

**ఎస్ సిఓ సభ్యదేశాల శిఖరాగ్ర సదస్సు నిర్ణయం - భారత ప్రధానితో సహా ఎనిమిదిదేశాల అధినేతల రాక**

సమర్కండ్ (ఉజ్బెకిస్థాన్): తీవ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాద ముఠాల నిర్మూలనపై ఉజ్బెకిస్థాన్ లోని సమర్కండ్ లో భారత్ తోసహా ఎనిమిది దేశాలతో కూడా ప్రాంతీయ శిఖరాగ్ర సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్ సిఓ) తీవ్రవాద, వేర్పాటువాదం, తీవ్రవాద ముఠాలను తుదముట్టించడంపై జాయింట్ డిక్లరేషన్ చేయాలని సమావేశం నిర్ణయించింది. భారత ప్రధాని నరేంద్రమోడీతో సహా ఎనిమిది దేశాల అధినేతలు ఈ సమావేశానికి హాజయ్యారు. వార్షిక శిఖరాగ్ర సమావేశం ముగింపు సందర్భంగా విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో %బాజూ% సభ్య దేశాల నాయకులు, ఉగ్రవాదం, తీవ్రవాదాల ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని తీవ్రంగా ఖండించారు.

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (%బాజూ%) సభ్యదేశాల భూభాగాలపై నిషేధిత తీవ్రవాద, వేర్పాటువాద, తీవ్రవాద గ్రూపుల యొక్క ఒకే జాబితాను సిద్ధం చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ ప్రాంతాలకు వాటి ద్వారా ఎదురయ్యే ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వారి జాతీయ చట్టాలకు అనుగుణంగా ఏకాభిప్రాయం ఆధారంగా %బాజూ% సభ్యదేశాల భూభాగాల్లో కార్యకలాపాలు నిషేధించబడిన తీవ్రవాద, వేర్పాటువాద, తీవ్రవాద సంస్థల యొక్క ఉమ్మడి జాబితాను రూపొందించడానికి సభ్య దేశాలు విధివిధానాలను రూపొందించాలని నిర్ణయించాయి. ప్రయత్నిస్తాయని సమర్‌కండ్ డిక్లరేషన్‌లో పేర్కొన్నారు.

సమావేశంఅనంతరం విలేఖరులతో భారత విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా మాట్లాడుతూ తీవ్రవాద ముప్పును గుర్తించడంలో ఎస్ సిఓ సభ్య దేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయని అన్నారు. రసాయన, జీవాయుధ తీవ్రవాదం యొక్క ముప్పును ఎదుర్కోవడానికి ఎస్ సిఓ సభ్యులు రసాయన ఆయుధాల అభివృద్ధి, ఉత్పత్తి, నిల్వలు, ఉపయోగం నిషేధంపై ఐక్యత పాటించాలని పిలుపు నిచ్చారు. "ప్రకటిత రసాయన ఆయుధాల అన్ని నిల్వలను ముందస్తుగా నాశనం చేయడం యొక్క ప్రాముఖ్యతను డిక్లరేషన్ లో నొక్కిచెప్పారు.

ఇదిలావుండగా ఎస్ సిఓ సభ్య దేశాలు అంతర్జాతీయ వాణిజ్య ఎజెండాను చర్చించడానికి, బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థ యొక్క నియమాలను అనుసరించడానికి ఒక కీలక వేదికగా మరింత ప్రభావవంతమైన ప్రపంచ వాణిజ్య సంస్థ సదస్సు నిర్వహించాలని విజ్ఞప్తిచేశాయి. ఎస్ సిఓ... ప్రముఖ దేశాల కూటమి నాటోకు ప్రత్యామ్నాయ కూటమిగా ప్రపంచదేశాలు పరిగణిస్తున్నాయి. ఇది ఎనిమిది మంది సభ్యదేశాల ఆర్థిక, భద్రతాంశాల పరిరక్షణే లక్ష్యంగా అతిపెద్ద ప్రాంతీయ అంతర్జాతీయ సంస్థలలో ఒకటిగా ఎస్ సిఓ కూటమి ఆవిర్భవించింది. 2017లో భారత్, పాకిస్థాన్ ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాయి. రష్యా, చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షులచే 2001లో షాంఘైలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఎస్ సిఓ ఏర్పాటైంది. సభ్య దేశాల భద్రత, రక్షణకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేకంగా వ్యవహరించే ఎస్ సిఓ, దాని ప్రాంతీయ తీవ్రవాద నిరోధక నిర్మాణం (%=ాయా%)తో భద్రత-సంబంధిత సహకారాన్ని మరింతగా పెంచుకోవడంలో భారతదేశం ఆసక్తిని కనబరుస్తోంది.



# మతాలపై అవగాహనలేకుండా మాట్లాడుతున్న జగన్

◆ అరసవల్లి సూర్యుడు ప్రపంచానికి వెలుగునిచ్చే దేవుడు ◆ మాజీ మంత్రి జవహర్



**అమరావతి:** జగన్‌రెడ్డి మతాల పట్ల అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి జవహర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అరసవల్లి సూర్య దేవాలయంలో దేవుడు ఉత్తరాంధ్రా దేవుడే కాదని, హిందు మతంలోనే కాదు ప్రపంచానికి వెలు గులు నిచ్చేదేవుడని తెలిపారు. సూర్య భగవానుడిని ఒక ప్రాంతానికి పరిమితం చేసి మాట్లాడటం జగన్ అవగాహనారాహిత్యానికి పరాకాష్ట అన్నారు. మైనారి టీలు, దళితుల పుట్టుకలపై అసెంబ్లీ వేదికగా మాట్లా డుతున్నా జగన్ నిరోధించటం లేదని మండిపడ్డారు. మేరుగ నాగార్జున దళితులకు, బొత్స మైనారిటీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ జగన్ అహం చల్లారటానికి వేదిక అయిందన్నారు. వైసీపీ నాయకులతో తిట్టించి జగన్ ఆనందం పొందుతున్నాడని విమర్శించారు.ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి అమరావతిని అడ్డుకుంటున్నాడని ధ్వజ మెత్తారు. అమరావతి మహా పాదయాత్ర దండ యాత్ర కాదని, అది ఒక త్యాగధనుల యాగం.

రాజసూయ, అశ్వమేధ యాగంలా అమరావతి యాగం జరుగుతోందని వివరించారు. అమరావతి రైతుల త్యాగం బురదలో పోసిన పన్నీరు కాకూడదని పాదయాత్రకు ఉత్తరాంధ్ర స్వాగతం పలుకుతోందని మాజీ మంత్రి జవహర్ పేర్కొన్నారు.

# మేరుగ నాగార్జున డీఎన్ఏ టెస్టు చేయించుకోవాలి

◆ దళితుడినని చెప్పుకునే అర్హత అతనికి లేదు

◆ ఎమ్మెల్యే డోలాకు, దళితులకు క్షమాపణలు చెప్పాలి

◆ టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు డిమాండ్



**అమరావతి:** శాసనసభలో దళిత మాతృమూర్తులను మంత్రి మేరుగ నాగార్జున అవమానించడం అత్యంత బాధాకరమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించి పాలన చేశారని గుర్తు చేశారు. దళిత సంక్షేమానికి సాధికారత తీసుకొచ్చినట్లు తెలిపారు. నేడు జగన్‌రెడ్డి రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తూ, దళితుల హక్కులను, పథకాలను తుంగలో తొక్కుతున్నా మాట్లాడలేని మేరుగ నాగార్జున నిజమైన దళితుడో కాదో డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవాలన్నారు. దళితులకు రాజ్యాంగపరంగా ఏర్పడిన పథకాలను జగన్‌రెడ్డి హరిస్తుంటే అంటీముట్టనట్లు ప్రవర్తిస్తున్న నువ్వు దళితుడికి పుట్టావో లేదో ఆత్మపరిశీలన చేసుకోవాలని మేరుగ నాగార్జునకు హితవు పలికారు. దళితులను వైసీపీ నాయకులు అత్యంత కిరాతకంగా వేధిస్తూ,చంపుతున్నా, అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నా, అత్యాచారాలకు పాల్పడుతున్నా మాట్లాడలేకపోతున్న నువ్వు దళితులకు పుట్టావో లేదో టెస్టు చేయించుకుంటే మంచిదన్నారు. అసలు నిజంగా నువ్వు దళితుడివే అయితే,మరో దళితుడిని అవమానించవన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్‌ను అడ్డుపెట్టుకుని, ఉద్యోగం సంపాదించి, మంత్రి పదవి పొంది సాటి దళితుడిని చట్టసభలో అవమానించావంటే నువ్వు దళిత ద్రోహివని మండిపడ్డారు. దళితులు స్వశక్తితో బ్రతికేందుకు చంద్రబాబు ప్రత్యేకంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాలు అమలు చేసినట్లు గుర్తుచేశారు. దళితులకు భూమి కొనుగోలు పథకం తెచ్చి పాలేరు వ్యవస్థ నుంచి రైతు స్థాయికి తీసుకొచ్చినట్లు వివరించారు. ఇటువంటి మహోన్నతమైన పథకాలను రద్దు చేసిన మూరు?డు జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడలేకపోవడం దళిత ద్రోహమేనన్నారు. దళితుల ప్రయోజనాల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతిపక్షంలో ఉన్నా ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సాటి దళిత సభ్యుడి పుట్టుకను కించపరిచిన నువ్వు దళితుడినని చెప్పుకునే అర్హతను కోల్పోయావని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో చంద్రబాబు విదేశీ విద్యా పథకాన్ని అమలు చేశారని, ఆ మహనీయుడి పేరును తొలగించి జగన్ పేరు తగిలించుకుంటే కనీసం పల్లెత్తి మాట మాట్లాడకపోవడం దళిత ద్రోహం కాదా నాగార్జున అని ప్రశ్నించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దోచుకున్నా మాట్లాడలేదంటే నువ్వు నిజంగా దళితుడివో కాదో తేల్చుకోవాలన్నారు. లేదంటే ఏ అసెంబ్లీ సాక్షిగా సాటి దళితుడిని, మాతృమూర్తుల శీలాన్ని కించపరిచావో అదే అసెంబ్లీ సాక్షిగా ఆ దళిత శాసనసభ్యుడు డోలా బాలవీరాంజనేయస్వామికి,రాష్ట్రంలోని దళితులందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలా చేయకపోతే రాష్ట్ర దళితుల ఆత్మగౌరవాన్ని అసెంబ్లీ సాక్షిగా జగన్ రెడ్డి కాళ్ల వద్ద తాకట్టుపెట్టినట్టే భావించాల్సి వస్తుందని పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు.

# పల్నాటి పులి కోడెల జ్ఞాపకాలు పదిలం

**టీడీపీ జాతీయ కార్యాలయంలో నేతల నివాళి**

**అమరావతి:** తెలుగుదేశం పార్టీ నేత, శాసనసభ మాజీ స్పీకర్ దివంగత డాక్టర్ కోడెల శివప్రసాద్ తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారని టీడీపీ నేతలు కొనియాడారు. కోడెల శివప్రసాద్ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోడెల డాక్టర్‌గా, రాజకీయ నేతగా ప్రజల మనసులు గెల్చుకున్నారని మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్రలు అన్నారు. 36 ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రజలకు అండగా నిలిచి నట్లు చెప్పారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా, హోం మంత్రిగా ప్రజలకు విశేష సేవలు చేవలందించినట్లు వివరించారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తొలి స్పీకర్‌గా ఆయన నిర్వహించిన పాత్ర ఆదర్శనీయమన్నారు. డాక్టర్‌గా, పల్నాటి బిడ్డగా ఆయన మంచి గుర్తింపు పొందారని చెప్పారు. రాజకీయ కక్ష సాధింపులతో కోడెల శివప్రసాద్‌ను బలి తీసుకున్నారని బాధను వ్యక్తం చేశారు. ఎవరు ఏమి చేసినా ప్రజల మనసుల్లో కోడెల చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, టీడీపీ హెచ్‌ఆర్డీ చైర్మన్ రామాంజనేయులు, టీడీపీ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఎన్నారై కోఆర్డినేటర్లు బుచ్చి రాంప్రసాద్, చప్పిడి రాజశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, టీఎన్టీయూసీ రఘురామరాజు, వీరంకి గురుమూర్తి, పరుచూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌రెడ్డి బాదుడుకు చరమగీతం పాడాలి : బగ్గు రమణమూర్తి



నరసన్నపేట: జగన్‌రెడ్డి బాదుడుకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. పిరియగ్రహారం పంచాయితీలో నిర్వహించిన "బాదుడే-బాదుడు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామ విధుల్లో పర్యటించిన ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సెక్రటరీ కిల్లి వేణుగోపాల్ స్వామీ, మాజీ సర్పంచ్ లావేటి క్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శి, గొందు మురళీకృష్ణ, సీనియర్ నాయకులు బైరి భాస్కర్ రావు, మైలపల్లి త్రినాథ, ప్రగడ ఆనంద్, లూకాలపు రాంబాబు, డోల ప్రసాద్, గొర్ల యర్రయ్య, బెవర సింహాద్రి, చింతూ యండన్నా, కోరాడ నాగరాజు, కొమర యర్రయ్య, చిట్టిసింహాచలం, పంచిరెడ్డి సింహాచలం, తాడేలా మల్లేష్, బొమ్మాళి బలరాం, తెలుగుయువత అధ్యక్షులు ఉప్పాడ అప్పలరెడ్డి, సూరపు సీతసాగర్, చీట్టి వెంకటరమణ, అల్లరాజు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాపును చూసి బలుపు అనుకుంటే ఎలా? తంగిరాల సౌమ్య



నందిగామ టౌన్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై ఆర్కే రోజా చేసిన అనుచిత వ్యాఖలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామలో మీడియాతో మాట్లాడిన ఆమె వైసీపీ నాయకులు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని, అటువంటి వారికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు. మెరుగు నాగార్జున సైతం తోటి శాసన సభ్యుడిపై దూషణలకు దిగడం దారుణమన్నారు.

### • వైసీపీ ప్రభుత్వంపై మండిపాటు

జబర్దస్త్, క్యాసినో వారికి మంత్రి పదవులు ఇస్తే చట్ట సభలో ఏ విధంగా మాట్లాడుతున్నారు చూస్తున్నామన్నారు. చట్ట సభలు అంటే ప్రజాసమస్యలు చర్చించుకునేదని... వైసీపీ పాలనలో బూతుల సభగా మారిందని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు గడప గడపకు కార్యక్రమంతో జనంలో తిరగలేక ఇళ్లల్లో పడుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పోలీసు బలగాలతో, పరదాల మధ్య బయట తిరుగుతున్నారని విమర్శించారు. "మీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల రావాలి" అంటూ తంగిరాల సౌమ్య సవాల్ విసిరారు. ఈ మూడేళ్లలో దళితులకు ఏం చేశారు? ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ప్రజలు తప్పనిసరిగా మీకు బుద్ది చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని సౌమ్య వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడికి అన్నం పెట్టడమే టీడీపీ ధ్యేయం : ఆరిమిల్లి



తణుకు: ఎన్ని రక్తపాతాలు సృష్టించినా పేదవాడికి మూడుపూట్ల అన్నం పెట్టడమే టీడీపీ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్ ఏర్పాటులో భాగంగా ఒక్కరోజు అన్నదానం చేయాలన్న టీడీపీ నాయకత్వం పిలుపు మేరకు శుక్రవారం తణుకు పట్టణంలోని కప్పలి వెంకన్న సెంటర్ నందు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. సుమార్ 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ఎన్ని రక్తపాతాలు, విధ్వంసకర కుట్రలు పన్నినా పేదలకు అన్నదానం చేస్తామన్నారు. అన్న క్యాంటీన్లు ధ్వంసం చేసి, నోటి కాడ కూడు లాక్కునే నీచ సంస్కృతికి వైసీపీ ప్రభుత్వం దిగజారిందన్నారు. టీడీపీ పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. పేదవాడి కోసం ఎక్కడిదాకైనా వెళ్లి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వైసీపీ ప్రభుత్వానికి దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు భారంగా మారిన జగన్‌రెడ్డి బాదుడు

● పాడేరులో గిడ్డి ఈశ్వరీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పాడేరు: ప్రజలకు భారంగా మారిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పాడేరు జి మాడుగుల మండలం, గడుతూరు పంచాయతీ గొడ్డ గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ పాల్గొన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో పాటు విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు వెంటనే తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జగన్‌రెడ్డి బాదుడు పాలనకు జనం చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకులో కిడారి శ్రావణ్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



అరకు: పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డి కడుపు మంటగా ఉందని, కాబట్టే అన్నా క్యాంటీన్లు కూల్చివేస్తున్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరకు నియోజకవర్గ అరకువేలి మండల కేంద్రంలో కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. పేదవాడి ఆకలి తీర్చలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పేదవాడికి అన్నం పెట్టడం వల్ల మనస్సు తృప్తిగా ఉంటుందని కానీ రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లను వైసిపి ప్రభుత్వం అడ్డుకునే కార్యక్రమం చేస్తుందన్నారు. పేదవాడికి అన్నం పెట్టాలేని దుస్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో అన్న క్యాంటీన్ ద్వారా అన్నం పెడితే రాష్ట్ర వైసిపి ప్రభుత్వనికి అసూయ బాధ కలుగుతుందన్నారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జగన్ పాలనను ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. అరకువేలిలో ఏర్పాటు చేసే అన్న క్యాంటీన్ ద్వారా పేదలు భోజనం కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అరకు పార్లమెంట్ కోశధికారి వంతాల నాగేశ్వరరావు,శెట్టి బాబురావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, స్టేట్ తెలుగుయువత ఆర్గనైజ్ కార్యదర్శి కిల్లో సాయిరాం,దారెల సర్పంచ్ పాండురంగ స్వామీ,మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన్న,టీడిపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి, టీడిపి సీనియర్ నాయకులు బొరిబోరి లక్ష్మి,ఎల్ బి కళావతి,డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు సుబ్బారావు,అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దెబ్బకు రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి పోయింది



● బాపట్లలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు

బాపట్ల: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందని బాపట్ల టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బాపట్ల టౌన్‌లో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగా పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఏక్కడా అభివృద్ధి లేదని, చదువుకున్న యువత ఉద్యోగ అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు తరిపోతున్నారని అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్‌రెడ్డి... రోజుకో కొత్త నిబంధనలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నారని అన్నారు. ఒక బాదుడు మరో వైపు పన్నుల భారంతో ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రాబోయేరోజుల్లో ప్రజలే తగిన బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరావు, సుందరరామయ్య, సుబ్బారావు, పిచ్చయ్య సుబ్రహ్మణ్యం, శివ ఏడుకొండలు, తాతజయప్రకాష్, నారాయణ, వడ్లమూడి వెంకటేశ్వరరావు, విన్నకోట వీరయ్య నాయుడు, ఫారీద్ మస్తాన్, వేమవరపు విజయ్, పంగులూరి శ్రీనివాసరావు, బుర్లే రామ సుబ్బారావు, భీమా లేలకృష్ణ, అబ్రార్ చెన్నుపాటి కిషోర్, పల్లం సరోజిని, జిట్టా ప్రమీలా రాణి, చెన్నుపాటి హైమవతి, వేమవరపు విజయ, సురగాని శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి : ముద్దరబోయిన



నూజివీడు: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణం 30వ వార్డ్ స్టేషన్ తోటలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించి ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మునునూరు రాజా, వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చీపు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి దుబ్బిరెడ్డి వెంకట్రావు, గొల్లు దుర్గా దేవి, పాదం సత్యనారాయణ, తలపంటి రాజశేఖర్, కందుపల్లి చెన్నారావు, దాసరి స్వామి, వేమూరి కృష్ణ రావు, దారుగ జగదీష్ (బుడ్డీ), రాయి రంగారావు, పందేటి చిన్న కోటేశ్వరావు, కృష్ణ, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాదయాత్రకు వేమూరు నియోజకవర్గ ప్రజల విరాళం

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు చేతుల మీదుగా జే.ఏ.సీ సభ్యులకు అందజేత

వేమూరు: అమరావతి రైతుల మహా పాదయాత్రకు మద్దతుగా వేమూరు,అమర్తలూరు, చుండూరు మండలాల ప్రజలు 18 లక్షల రూపాయల విరాళాన్ని మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు చేతుల మీదుగా జే.ఏ.సీ కమిటీ సభ్యులకు అందజేశారు. శుక్రవారం అమరావతి రైతుల మహాపాదయాత్ర వేమూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో వేమూరు,అమర్తలూరు, చుండూరు,కొల్లూరు,భట్టిప్రోలు మండలాల రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమరావతి రైతులపై పూల వర్షం కురిపించారు. అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపి రైతులతో కలిసి నడిచారు. జగన్‌రెడ్డి మూర్ఖపు



నిర్ణయాలతో రాష్ట్రం సర్వనాశనమైందని, రాజధానికి భూములిచ్చిన రైతులు రోడ్డుపైకి తీసుకొచ్చారని అన్నారు. వికేంద్రీకరణ పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్న జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆనందబాబు పేర్కొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం : తిక్కారెడ్డి

● బూదురు కురువ నారాయణ కుటుబానికి పరామర్శ



మంత్రాలయం: మంత్రాలయం మండలంలోని బూదురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురువ నారాయణ గత కొన్ని రోజులు క్రితం యాక్సిడెంట్‌లో మృతి చెందారు వారి ఇంటికి వెళ్లి కురువ నారాయణ కుటుంబాని పరామర్శించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి పరామర్శించి మీ కుటుంబానికి తెలుగు దేశం పార్టీ, మేము అండగా ఉంటాం అని అధైర్య పడవద్దు అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పాలకుర్తి తిక్కారెడ్డి కుటుంబ సమస్యలు తెలుసుకోని అన్ని విధాలుగా మీకు అండగా ఉంటాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశప్ప స్వామి, జిల్లా కార్యదర్శి బూదురు మల్లికార్జునరెడ్డి, వగరూరు రామిరెడ్డి, మాధవరం అమర్నథ్ రెడ్డి, కృష్ణా రెడ్డి, బాస్కర్‌రెడ్డి వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే బాలా వీరాంజనేయ స్వామికి క్షమాపణ చెప్పాలి

● తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ డిమాండ్



తిరువూరు: అసెంబ్లీ సాక్షిగా కొండేపి ఎమ్మెల్యే బాలా వీరాంజనేయస్వామిని మంత్రి నాగార్జున, నువ్వు దళితుడికే పుట్టవా..? అని మంత్రి నాగార్జున చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని, తక్షణమే బాలా వీరాంజనేయస్వామికి క్షమాపణ చెప్పాలని తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా కొండేపి ఎమ్మెల్యే బాలా వీరాంజనేయ స్వామిని మంత్రి నాగార్జున నువ్వు దళితుడికే పుట్టవా..? అని అనడం సిగ్గు చేటు, నీచాతి నీచమని ఆయన పేర్కొన్నారు. వ్యక్తులను, మరి ముఖ్యంగా మహిళలను అవమానించే విధంగా వైసీపీ మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడటం వారి దిగజారుడు తానానికి నిదర్శనమన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ, అనంతరం దళితులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఒక అడుగు ముందుకు వేసి వారికున్న స్థాయిని దిగజార్చి మాట్లాడు తున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు చేసే రెచ్చ గొట్టే వ్యాఖ్యలతో, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు దళితులపై దాడులు చేస్తున్నారు. అసెంబ్లీ సాక్షిగా కొండేపి శాసనసభ్యులు బాల వీరాంజనేయస్వామిని ముఖ్యమంత్రి మెప్పు కోసం మంత్రి నాగార్జున "నువ్వు దళితులకే పుట్టావా? అనడం చాలా దుర్మార్గం" అని మండిపడ్డారు. నువ్వు ఒక దళితుడు అయి వుండి, తోటి సహోదర దళితుడిని, అసెంబ్లీ సాక్షిగా నువ్వు దళితుడికే పుట్టావా? అని ప్రశ్నించిన మేరుగ నాగార్జునను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ కక్ష సాధింపు, దుర్మార్గపు రాజకీయాలకు బలయిన వ్యక్తి కోడెల

● మంగళగిరిలో నివాళులర్పించిన పలువురు టీడీపీ నేతలు



మంగళగిరి: నవ్యాంధ్ర తొలి శాసన సభ స్పీకర్ డా॥ కోడెల శివప్రసాద్ మూడవ వర్ధంతి కార్యక్రమం నియోజకవర్గ టీడిపి కార్యాలయం డాక్టర్ ఎమ్.ఎస్.ఎస్ భవన్‌లో మంగళగిరి పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోడెల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రిగా, నవ్యాంధ్ర తొలి శాసన సభ స్పీకర్‌గా, పేదలకు ఉచితంగా వైద్యం అందించి పేదల డాక్టర్‌గా కోడెల శివప్రసాదరావు చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. కోటప్పకొండ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని అన్నారు. బసవతారం కాన్సర్ హాస్పిటల్‌కు కోడెల అందించిన సేవలు అజరామరమన్నారు. ఒక్కరూపాయికే వైద్యం అందించిన మహానుభావుడు, అన్న ఎన్టీఆర్ పిలుపు మేరకు రాజకీయాలకు వచ్చి, ప్రజాసేవ ద్వారా అన్న ఎన్టీఆర్ ఆశయాలను ప్రజలలోకి తీసుకొని వెళ్ళి న వ్యక్తి కోడెల శివప్రసాద్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, మంగళగిరి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు తోట పార్ధ సారధి, పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి రూరల్ మండల ఉ పాధ్యక్షులు కొమ్మ సుకుమార్, గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు చాగంటి పాటి పూర్ణచందరరావు, ఊట్ల శ్రీమన్నారాయణ, గుంటూరు పార్లమెంట్ తెలుగురైతు అధికార ప్రతినిధి రావూరి రవి ప్రసాద్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ యస్సీ సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణరావు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు కూరపాటి మురళీ రాజు, నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, నియోజకవర్గం యస్సీ సెల్ అధికారప్రతినిధి వెలగపాటి విలియం, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు గోసాల రాఘవ, మండల బీసీ సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, పట్టణ కమిటీ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదపారుపూడిలో టీడీపీ నేతల అరెస్టు... ఉద్రిక్తత

● టీడీపీ బీసీ సెల్ నాయకుడు ఈశ్వరరావుపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



గుడివాడ: టిడిపి బీసీ సెల్ నాయకుడు ఈశ్వరరావుపై దాడికి పాల్పడిన వైసిపి కార్యకర్తలు, మాజీ మంత్రి కొడాలి నాని పీఏ లక్ష్మోజిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెదపారుపూడి పోలీస్‌స్టేషన్ ముట్టడికి టిడిపి శ్రేణులు యత్నించారు. ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న టిడిపి శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో, తప్పు చేసిన వారిని అరెస్టు చేయమంటే తమను అడ్డుకోవడం ఏంటంటూ టిడిపి నేతలు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దాడికి పాల్పడిన వైసిపి కార్యకర్తలు, మాజీ మంత్రి కొడాలి నాని పీఏ లక్ష్మోజిలపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసేవరకు తాము వెనుతిరిగేది లేదని పార్టీ శ్రేణులు రోడ్డుపై ధర్నాకు దిగారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పామర్రు టిడిపి ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా తదితర టిడిపి నాయకులను ఈడ్చుకుంటూ పోలీసులు వాహనాల్లో ఎక్కించారు. అరెస్టు చేసిన టిడిపి నేతలను పోలీసులు వివిధ స్టేషన్లకు తరలించారు. వైసిపి కార్యకర్తల చేతిలో దాడికి గురై, చావు బతుకుల మధ్య ఉన్న బీసీ నేత ఈశ్వరరావుకు న్యాయం చేయమని అడుగుతుంటే తమను అరెస్టు చేయడం దుర్మార్గమని టిడిపి నేతలు మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అక్రమాలకు ఇంతకంటే నిదర్శనం అవసరం లేదని పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తోపులాటలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి.

## నకిలి పత్తి విత్తనాలతో రైతులు పూర్తిగా నష్టపోయారు

● బాధిత రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్



నంద్యాల:నంద్యాల మండలం ఎ.శివరామపురం, చింతకుంట, పుసులూరు ప్రాంతాలలో తులసి సీడ్స్ కంపెనీ పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన రైతుల పొలాలను నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పరిశీలించారు. టీడీపీ రైతుసంఘ రాష్ట్రకార్యదర్శి గుంటుపల్లి హరిబాబుతో కలిసి రైతుల్ని పరామర్శించారు. పంట నష్టపోయిన తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. తులసిసీడ్స్ వారి అఖిర రకం పత్తి విత్తనాలను జూలై నెలలో నాటామని 90రోజుల అనంతరం కూడా పూతా పిందలేకపోవడంతో నష్టపోయామని రైతులు బ్రాహ్మనందరెడ్డికి వివరించారు. దాదాపు 700 ఎకరాలలో పత్తి నాటామని ఎకరాకి 30వేలకు పైబడి పెట్టుబడి పెట్టి నష్టపోయామని రైతులు వాపోయారు. ఈవిషయంపై ఇప్పటికే జిల్లాకలెక్టరును కలిసి సమస్య వివరించామని ఫలితంలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తులసి సీడ్స్‌కు సంబందించిన పత్తి పొలాలను పరిశీలించామని పక్కనే ఉన్న నూజివీడు సీడ్స్ రకం పత్తి పొలాలను పరిశీలించామని నూజివీడు సీడ్స్ రకం పత్తి బాగుందన్నారు. ఒకే ప్రాంతంలో రెండుకంపెనీలలో తులసి కంపెనీ సీడ్ నాశిరకంగా తేలిందన్నారు. తులసి సీడ్స్ ఉపయోగించిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నకిలీ పత్తి విత్తనాలు నాటి నష్టపోయిన రైతుల గురించి అధికారులకు తెలిసినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు ఉ న్నారని, రైతులకు న్యాయం జరిగేదాక తెలుగుదేశంపార్టీ తరుపున పోరాడతామన్నారు. రైతులకోసం ప్రభుత్వం ఆర్ బికెలు పెట్టామని గొప్పాలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో రైతులకు ఒరిగింది ఏమీలేదన్నారు. ఎందుకు ఉపయోగపడని ఆర్‌బికెలను రద్దుచేసి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులకు అందించిన విదంగా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని భూమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు అనుమతివ్వాలి: కాకినాడలో పోలీసులకు టీడీపీ శ్రేణుల వినతి



కాకినాడ: ఈనెల 19వ తేదీ సోమవారం నాడు నిర్వహించ తలపెట్టిన అన్నా క్యాంటీన్ జగ్గంపేట సెంటర్లో గల పాత పోలీస్ స్టేషన్ స్థలంలో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్.వి.ఎస్ అప్పలరాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట సబ్ ఇన్స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లను వైసీపీ అడ్డుకోవడం దుర్మార్గమని, పేదవాడికి అన్నం పెట్టేందుకు సైతం అనుమతులు తీసుకురావడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నోటికాడ కూడు లాక్కునే నీచ సంస్కృతికి వైసీపీ దిగజారింది

● చంద్రగిరి అన్నా క్యాంటీన్ ప్రారంభించిన పులివర్తి నాని



చంద్రగిరి: పేదవాడికి మూడుపూట్ల కడుపునిండా అన్నం పెట్టడమే టీడీపీ ధ్యేయమని చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరిలో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు భోజనం వడ్డించారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని రక్తపాతాలు, విధ్వంసకర కుట్రలు పన్నినా, పేదలకు అన్నదానం చేస్తామన్నారు. అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేసి, నోటి కాడ కూడు లాక్కునే నీచ సంస్కృతికి వైసీపీ ప్రభుత్వం దిగజారిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కాలకేయుడుతో పోల్చుతూ ప్రభుత్వంపై పులివర్తి నాని విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకి రావాలంటే పాస్‌పోర్టులు, వీసాలు కావాలా?

● మంత్రి అమర్‌నాథ్‌పై మండిపడ్డ బండారు అప్పలనాయుడు




విశాఖ: ఉత్తరాంధ్రకి రావాలంటే పాస్ పోర్టులు, వీసాలు కావాలా? అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు ప్రశ్నించారు. ఉత్తరాంధ్రకు ఎవరైనా రావాలంటే మంత్రి అమర్‌నాథ్ పర్మిషన్ తీసుకోవాలా? విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఏఊరని ఆయన్ని ఇక్కడకు తీసుకువచ్చారు? జిల్లాకు సంబంధంలేని వ్యక్తుల వెనుక అమర్ ఎందుకు తిరుగుతున్నారు? ఇతర ప్రాంత వ్యక్తులు ఉత్తరాంధ్రను దోచుకుంటూ వుంటే మీరు వారికి కాపలా కాస్తారా? అందరి దేవుళ్లను కొందరి దేవుళ్లను చేసేంత పెద్ద రాజకీయ నాయకుడిగా అమర్నాథ్ తయారు అయ్యారని అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అశాంతి రేకెత్తించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోందన్నారు. అందులో భాగంగానే ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ కార్యదర్శి కోట్ని బాలాజీ, పొదుపు కుమార్, బుదుమూరి గోవిందు, పి.జయరాజ్ జాన్, నడిగట్ల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతుల్ని ఆదుకోవాలి : తిక్కారెడ్డి



మంత్రాలయం: ఉల్లి రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రాలయం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో ఉల్లి రైతులను ఆయన పరామర్శించారు. ఉల్లి పంటకు క్వింటానికి రూ. 3వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాల కారణంగా ఈ సంవత్సరం ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తినడానికి తిండే లేకపోతే.. మీసాలకు సంపంగి నూనె అన్న చందంగా సీఎం తీరు !

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ఆగ్రహం



కడప: తినడానికి తిండే లేకపోతే మీసాలకు సంపంగి నూనె అన్న చందంగా సీఎం తీరుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలే ఇవ్వడానికి గతే లేదు.. ఇక మూడు రాజధానుల ఎక్కడ కడతారని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి మూడేళ్ళలో సాధించిందేమిటీ? రాజధాని ప్రాంతంలో గతంలో నిర్మించిన భవనాలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక ఒక పరిశ్రమ తెచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రాంతాల మధ్య విద్వేషాలను సృష్టించేలా జగన్ ప్రసంగందని, కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతే రాజధానిగా ప్రకటించింది. తుగ్లక్ పాలనను తలపింప చేస్తున్న జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు. సొంత జిల్లాకు ఏం చేయలేని సీఎం మూడు రాజధానులు కడతానంటే నమ్మే వారు లేరన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం మానుకోని దమ్ముంటే కడపలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలన్నారు. జగన్‌రెడ్డి నిర్ణయాలను ప్రజలు ఛీకొడుతున్నా ప్రతిపక్ష పార్టీపై దుమ్మెత్తి పోయడమే లక్ష్యంగా రాష్ట్రాన్ని జగన్ పరిపాలిస్తున్నారని అన్నారు. ప్రజలు రాజధాని రైతులకు మద్దతు తెలిపినా జగన్‌రెడ్డి ఓర్చుకోలేక పోతున్నాడని రాబోయే రోజుల్లో జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● శ్రేణులకు దేవగుడి భూపేష్‌రెడ్డి సూచన



జమ్మలమడుగు: వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుపై నేతలు, కార్యకర్తలు ప్రధానంగా దృష్టి సారించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి శ్రేణులకు సూచించారు. శుక్రవారం ఎర్రగుంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐ టీడీపీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండలం ఇన్‌ఛార్జ్ జయరామిరెడ్డి, కడప పార్లమెంట్ ఆఫీస్ మేనేజర్ పవన్, తెలుగుదేశం పార్టీ మండలం బాధ్యులు మోహన్‌రెడ్డి, బయపురెడ్డి సంజీవరెడ్డి, పెద్ద శెట్ రమేష్ రెడ్డి, కొండాపురం మండలం ఐటీడీపి అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, నాగశేఖర్, విష్ణు ప్రసాద్, కొండారెడ్డి, పొన్నా చంద్ర రాంప్రసాద్, శివకుమార్, మహేష్ రెడ్డి, సుంకర నాగేశ్వరావు, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, వీరేంద్ర రెడ్డి, రామమోహన్ రెడ్డి, శేషారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వల్లెపు సుధాకర్, పులికొండు మునికృష్ణ, ఎర్రగుంట్ల రూరల్ ఐటీడీపి సభ్యులు మాలిక్, కిషోర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రఓబుళరెడ్డి, శ్రీనివాసురెడ్డి, నరసింహారెడ్డి, సురేష్, భాష, హనుమాన్ నాయక్, దత్తపురం యూత్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడెలకు నివాళులర్పించిన శావల దేవదత్



తిరువూరు: గంపలగూడెం టౌన్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోడెల శివప్రసాద్ 3వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్, పలువురు కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, చెరుకూరి రాజేశ్వరరావు, దిరిశాల వెంకటకృష్ణారావు, యనమద్ది పుల్లయ్యచౌదరి, బూరుగు నారాయణ, కరుణాకర్, షేక్ షేక్ బాబు, దిరిశాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మేరుగ నాగార్జున నోరు అదుపులో పెట్టుకోవాలి

● దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదు



ఏలూరు: అసెంబ్లీ సమావేశాలను ప్రతిపక్షాలను తిట్టడానికే నిర్వహిస్తున్నట్లుగా ఉందని, సభా సంప్రదాయాలకు విరుద్ధంగా వైసీపీ నేతలు నడుచుకోవడమే కాకుండా దళిత ఎమ్మెల్యేని మంత్రిస్థానంలో ఉన్న వ్యక్తి దూషణలకు దిగడం ఎంత వరకు సమంజసమని టీడీపీ ఎస్.సిసెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు ప్రశ్నించారు. శుక్రవారం భీమడోలు క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ శాసనసభలో వైస్సార్సీపీకి చెందిన దళిత మంత్రి మెరుగు నాగార్జున తనస్థాయి మరిచి ప్రవర్తించడం దారుణమన్నారు. టీడీపీ ఎమ్మెల్యేని అసభ్యంగా దూషించిన మంత్రి మెరుగు నాగార్జునను వెంటనే సస్పెండ్ చేయాలని లేదంటే, దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఉంగుటూరు నియోజకవర్గ దళిత నాయకుడు పైడిమాల యుగంధర్ మాట్లాడుతూ మేరుగు నాగార్జుననోరు అదుపులో పెట్టుకుని సభ్యతా, సంస్కారంతో మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంటా యువరాజు, రాజకపూర్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో కోడెల శివప్రసాదరావు వర్ధంతి

● పేదలకు అన్నదానం చేసిన టీడీపీ శ్రేణులు



పల్నాడు జిల్లా : నరసరావుపేటలో నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు 03 వర్ధంతి వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కోడెల ప్రసాద్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు జీవిఎస్ ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులను దూషిస్తే సహించేది లేదు



కావలి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొండేపి దళిత ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామిని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా వికృతంగా మాట్లాడి అవమానించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జునపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగార్జున దళిత కులానికి చెంది, అదే కులానికి చెందిన మరొకరిని ఈ విధంగా మాట్లాడడం నీచమైన చర్యగా పరిగణించారు. దాదాపు 28 పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే వాటిపై మాట్లాడకుండా ఈ అనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు. కేవలం మాల కులస్తులనే చంపే పథకాన్ని అమలు చేస్తున్న జగన్ సర్కార్‌ను నిలదీయకుండా, విచక్షణ రహితంగా మాట్లాడడం మంచిది కాదని, దళితులపై సానుభూతి ఉంటే నిర్వీర్యం చేసిన పథకాలను తిరిగి అమలు చేసి, దళితుల అభ్యున్నతికి కృషి చేయాలి కానీ ఇటువంటి మాటలు మాట్లాడితే సహించేది లేదని, తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే ఆందోళనా కార్యక్రమాలకు వైసీపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, పట్టణ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర వికలాంగుల విభాగం ఉపాధ్యక్షుడు మందువ వెంకట్రావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, పట్టణ రైతు అధ్యక్షులు చిట్టాబత్తిన మాల్యాద్రి, పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు శాంతి కుమార్, మహిళా నేతలు అమరజ్యో,తి విజయలక్ష్మి, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు చవల రామకృష్ణ, ద్రోణాదుల వెంకట్రావు, మల్లె రమణయ్య, పల్లపు కుమార్, పల్లపు మోహన్, నేలపాటి మాల్యాద్రి, మొగిలి విజయ్, అమీర్, ఇనగంటి అనిల్, మహేంద్ర, నలమోతు శ్రీనివాసులు, కె నారాయణ, రఫీ, కరిముల్లా, పరుశురాం, రామతోటి నాగేంద్ర, వి వెంకటేశ్వర్లు నాయుడు, గోసు రవి యాదవ్, హరిబాబు, ఉప్పాల శ్రీనివాసులు, గొట్టిపాటి రాము, శ్రీను, నన్నే సాహెబ్, సురేంద్ర తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ కమిటీ వారు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

● గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్



గుంతకల్లు: పామిడి మండలంలోని వంకరాజు కాలువ, కండ్లపల్లి గ్రామాల్లో గత వారం రోజుల క్రితం పెన్నానది ఉధృతి వలన నష్టపోయిన రైతుల పొలాలను రైతులు, తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ పరిశీలించారు. జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ పామిడి మండలంలోని వంకరాజు కాలువ, కండ్లపల్లి గ్రామాలలో పూర్తిగా నీట మునిగి కుళ్లిపోయాయిన వరి పంటకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులను భరోసా కల్పించడానికి స్థానిక ఎమ్మెల్లే కానీ, ఎంపీ, మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం రాకపోవడం దుర్మర్గమన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ద లేకపోవడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందన్నారు. వరదలు వల్ల సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందరికి సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంకరాజుకాలువ,కండ్లపల్లి రైతులు పామిడి పట్టణ, మండలం, గుంతకల్లు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడెల సేవలు చిరస్మరణీయం



వినుకొండ: నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు 3వ వర్ధంతిని పురస్కరించుకుని వినుకొండలో జీవీ ఆంజనేయులు కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఒక్క రూపాయికే వైద్యం అందించిన మహానుభావుడు కోడెల శివప్రసాద్ అని, నేడు ఆయన మన మధ్యలో లేకపోయినా వారు చేసిన మంచి మనతోనే ఉందన్నారు. కోడెల సేవలు వెలకట్టలేని వని, వారి సేవలను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయజీవితంలో డాక్టర్‌గా, హెూవ్స్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, వైద్య, పౌరసరఫరాల మంత్రిగా, స్పీకర్‌గా పదవులుకే వన్నెతెచ్చిన వ్యక్తి కోడెల శివప్రసాదరావు అని అన్నారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని, కోడెల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని జీవీ పేర్కొన్నారు.

# జనంపై ధరల బాదుడు మోగుతోంది

● మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



మైదుకూరు: వైసీపీ పాలనలో జనంపై ధరల బాదుడు మోగుతోందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దువ్వూరు మండలం చల్లబసాయపల్లె పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. నిత్యావసర ధరల నుంచి పెట్రోలు, గ్యాస్, డీజిల్, సిమెంట్, ఇసుక, కూరగాయల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల మోతతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది యువత ఉపాధి అవకాశాల కోనం ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నాగార్జున బేషరుతుగా క్షమాపణ చెప్పాలి : పుచ్చా విజయ్



విశాఖ: మంత్రి మెరుగు నాగార్జున అసెంబ్లీ సాక్షిగా సహచర దళిత ఎమ్మెల్యే పట్ల అమానుషంగా మాట్లాడడాన్ని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవింద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. నగరంలో ఎల్ ఐ సి అంబెడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే ఆంజనేయులు పట్ల మంత్రి నాగార్జున చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. గౌరవప్రదమైన పదవిలో ఉంటూ సహచర దళితుడి పట్ల ఆ గౌరవంగా మాట్లాడడానికి మంత్రి నాగార్జునకు సిగ్గు లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని మచ్చని అన్నారు. తక్షణమే మంత్రి నాగార్జున బే షరతుగా ఆంజనేయులు క్షమాపణ చెప్పాలని పుచ్చా విజయ్ కుమార్, బుడుమూరి గోవింద్ లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇసుక పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద, రాష్ట్రపార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్,లోడగల కృష్ణ, ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్, పాదుగు కుమార్, గంట్యాడ ఆదినారాయణ,ముక్త రాజారావు,చిన్ని, కోనేటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



తంబళ్లపల్లె: రాష్ట్రంలో ఇటీవల అన్నా క్యాంటీన్లు కూల్చివేయడాన్ని నిరసిస్తూ మాజీ శాసనసభ్యులు శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె నియోజవర్గం మొలకల చెరువు మండలంలో పోలీస్ వారి దౌర్జన్యం హైడ్రామా మధ్యలో ఎట్టకేలకు అన్నా క్యాంటీన్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అధికార పార్టీ నేతలు ఈ అన్నదాన కార్యక్రమం అడ్డుకోవాలని ముందస్తుగా భారీగా దాదాపు 200మందిని పోలీస్ వారిని దింపడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగు తమ్ములు అన్ని మండలాలు నుండి భారీ ఎత్తున అక్కడకి చేరుకున్నారు. అంతకు ముందు ఈ విషయం తెలుసుకున్న తెలుగు తమ్ములు అన్ని మండలాలు నుండి భారీ ఎత్తున అక్కడకి చేరుకున్నారు. కార్యకర్తలు పైన కేసులు పెడుతామని బెదిరించిన తెలుగు తమ్ములు ఎక్కడ వెనకకి తగ్గలేదు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, క్లస్టర్స్, తెలుగు యువత అధ్యక్షులు ఇతర అనుబంధ కమిటీ నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా వ్యతిరేక పాలన ప్రభుత్వాన్ని సాగనంపాలి

● శ్రేణులకు జగదీశ్వరి పిలుపు



కురుపాం: పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం కేంద్రంలో తెలుగుదేశంపార్టీ మండల సర్వసభ్య సమావేశం మండల కన్వీనర్ అక్కేన మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కురుపాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ టీ జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రాష్ట్రంలో సామాన్యుడు బతకాలంటే ఈ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని అంతవరకు కార్యకర్తలు నాయకులు ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు వంట నూనెల ధరలను పెంచి సామాన్యుడిపై భారం మోపిరని మండిపడ్డారు. ఆర్టీసీ ఛార్జీలు, కరెంటు ఛార్జీలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పాలకులు పబ్బం గడుపుకుంటున్నారని ఆక్షేపించారు. అనంతరము గరుగుబిల్లి మండల కేంద్రంలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధి పురుషోత్తమ నాయుడు, అంబటి రాంబాబు, కోట సుమన్, భరత్ ఆర్నెపల్లి, గంగాధర్‌నాయుడు, వెంపటాపు, భారతి, వావిలపల్లిదివాకరు, బి.జగదీష్, పెద్దింటి పూర్ణచంద్రరావు, ఎం కృష్ణమనాయుడు, ఎర్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీలు సింహాచలం, వై శ్రీను, సర్పంచులు గోవింద నాయుడు, తవిటి నాయుడు, యువత భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లపై దాడులు చేయడం దుర్మార్గం

● గిద్దలూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు: ప్రకాశం జిల్లా రాచర్ల మండల కేంద్రంలో గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షులు కటికే యోగానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా నందమూరి తారకరామారావు చిత్ర పటానికి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమాన్ని అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం పేదలను నయవంచన చేసిందని ఈ మూడేళ్లలో పెరిగిన ధరలతో పేద ప్రజలు కనీసం మూడు పూటలు అన్నం తినే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తుంటే అది చూసి ఓర్చుకోలేని ఈ వైసీపీ ప్రభుత్వం... పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్‌లపై దాడులు చేయటం వారి దుర్మార్గమైన పాలనకు నిదర్శనమన్నారు. ఈ ప్రభుత్వం ఎన్ని దాడులు చేసినా తెలుగుదేశం పార్టీ అనుకున్న పనిని సాధించి తీరుతుందని పేద ప్రజలకు అన్న క్యాంటీన్ల ద్వారా అన్నదాన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షులు గోతం చక్రి యాదవ్, మండల బీసి సెల్ అధ్యక్షులు ఇప్పనగండ్ల అల్లావలి, మండల రైతు అధ్యక్షులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు పాపిశెట్టి శ్రీనివాసులు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దివాకర్, పార్లమెంట్ ఎస్సి నాయకులు కత్తి అనొజీరావు, యామా సంజయ్ పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు సిరిగిరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


ఢిల్లీ లిక్కర్ స్కాంలో
కదులుతున్న
వైసీపీ డొంక
ఢిల్లీలోని నివాసంలో ఈడీ సోదాలు
BREAKING NEWS
వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఢిల్లీ నివాసంలో ఈడీ సోదాలు
నెల్లూరులో ఈడీ సోదాలు
రేపో మాపో తాడేపల్లి ప్యాలెస్‌లో కూడా?
వణికిపోతున్న వైసీపీ

NTR TRUST
WE WORK THE TALK!

# న్యూట్రిఫుల్

Nutriful

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం, వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

- డైట్ ప్లాన్
- ఫిట్‌నెస్ ప్లాన్
- న్యూట్రాస్యూటికల్స్ సలహాలు
- జీవనశైలి మార్పులు



మధుమేహ నియంత్రణ




కొలెస్ట్రాల్ నియంత్రణ



బరువు తగ్గడం లేదా పెరగడం

న్యూట్రిఫుల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవడానికి స్కాన్ చేయండి

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు

**+91 888 111 0468కి వాట్సాప్ చేయండి**